అర్హులను గుర్తిస్తాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

లింగాల/బల్మూరు, జనవరి 23 : అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కేసీతండా, మగ్దూంపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై దర ఖాస్తులు సీకరించి అర్హులను గుర్తిస్తామన్నారు. మానవులకు క్రీడలు, ఆటలు ఎంతో ముఖ్యం అన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామంలో పది రోజులుగా కొనసాగుతున్న కేపీఎల్ క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. పోటీలో గెలుపొందిన జట్టులకు ఎమ్మెల్యే బహుమతులు, షీల్డును అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సీతారాం, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొండల్‌రావు, నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రాథోడ్, రాజులు, శివ, మాజీ ఎంపీపీ అరుణ నర్సింహరావు, వెంకట్ రెడ్డి, కాశన్న యాదవ్, గిరివర్ధన్‌గౌడ్, శ్రీపతిరావు, పద్మ, పాపమ్మ, సైదులు, శ్రీనివాసులు, రమేశ్, గంగాధర్, చంద్ర మోహన్, క్రికెట్ నిర్వాహకులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, జనవరి 23 : మండలంలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ గొల్లోనిపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్తు అంగన్‌వాడీ కేంద్రాలు పునాదులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి, ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక నాయకుడు సామేల్, హెచ్ఎం విష్ణువర్ధన్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, నాయకులు సంజీవ్‌కుమార్, పర్వత్‌రెడ్డి, జంగయ్య యాదవ్, అలీ, శేఖర్, శ్రీనుయాదవ్, పూల్‌సింగ్, చందు, బాబా పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 23 : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు రావాలంటే తాను టిక్కు పెట్టిన వారికే వస్తా యన్ని తెలకపల్లి మండల కార్యకర్తల సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అనడం సిగ్గుచేటని, బేషరతుగా అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాజేశ్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను కార్యకర్తలకే ఇస్తాననడం సిగ్గుచేటన్నారు. తాను టిక్కు పెట్టిన వారికే పథకాలు అని, అందుకు సంబంధించి ఆదేశాలను కలెక్టర్‌కు ఇచ్చామని కార్యకర్తల సమావేశంలో మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. మోసపూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇస్తున్న కొన్ని పథకాలను కూడా కార్యకర్తలకు అంటకట్టడంపై మండిపడ్డారు. ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పథకాల అమలు విషయంలో ఇలాంటి తప్పుడు మాటలను కార్యకర్తలకు చెప్పడం అవగాహన లేని పాలనను గుర్తు చేస్తుందన్నారు. ఆదివారం వరకు సమయం ఇస్తున్నామని, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పకుంటే సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, మండల లాధ్యక్షుడు రాంచందర్, హర్ష ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

రసాభాసగా.. గ్రామసభలు

- నిజాంబాద్‌లో అధికారులపై తిరగబడ్డ కాంగ్రెస్ మరో వర్గం
- వెలుమలపల్లిలో లిస్టు చూపెట్టకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం



బల్మూరు : అనంతవరంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

వంగూరు, జనవరి 23 : మండలంలోని అన్నారం, జాజాల, నిజాంబాద్, వెలుమలపల్లి, సర్వాయిపల్లి తండా, చాకలి గుడిసెలు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. నిజాంబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుండగా ఒక వర్గం నేతకు చెప్పి లిస్టు తయారు చేశారని మరో వర్గం నేతలు అధికారులపై విరుచుకుపడ్డారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు మంజూరు కాక పోవడంతోపాటు అనర్హులకు ఎలా మంజూరు చేస్తారని అధికారులను వారు ప్రశ్నించారు. వెలుమలపల్లిలో అర్హులకు మంజూరైన లిస్టు బహిర్గతం చేయక పోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. మీరు ఇష్టానుసారంగా ఎలా ప్రభుత్వ పథకాలను అనర్హులకు మంజూరు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు వెనుదిరిగారు.

ప్రభుత్వ పథకాలపై నితదీత

తిమ్మాజిపేట, జనవరి 23 : తిమ్మాజిపేట మండలంలో గురువారం జరిగిన గ్రామసభల్లో అధికారులని గ్రామస్తులు నిలదీశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు చాలామందికి రాలేదని, కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని గ్రామస్తులు ధ్వజమెత్తారు. చంద్రాయన్‌పల్లిలో రుణమాఫీపై ఎక్కువగా అధికారులను నిలదీశారు. అర్హత ఉన్నా మాఫీ కాలేదని ధ్వజమెత్తారు. తుమ్మలకుంటలో మాఫీ, ఇండ్లపై గోడవ జరిగింది. అప్పాజిపల్లిలో ఆత్మీయ బరోసాపై నిలదీశారు. బాజీ పుల్‌లో గుడిసెలో ఉన్నవారికి ఇండ్లు రాలేదని, ఇండ్లు, డబ్బులు ఉన్నవారికే వచ్చాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేశ్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మిదేవి, తాసీల్దార్ రామకృష్ణయ్య, ఏవో కమలకుమార్ పాల్గొన్నారు.

మరోసారి మోసం చేసేందుకే సభలు

చారకొండ, జనవరి 23 : ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయడానికే గ్రామసభలు నిర్వహించి ఆర్భాటం చేస్తున్నారని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవినాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, లేని పక్షంలో గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతామని ఆయన హెచ్చరించారు.

అనంతవరంలో..

బల్మూరు, జనవరి 23 : గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరానికే ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అనంతవరం, బాణాల, తుమ్మెన్‌పేట, మంగళకుంటపల్లి, నార్సయపల్లి, లక్ష్మీపల్లి గ్రామాల్లో ఉన్నత అధికారులు గ్రామసభను నిర్వహించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, రేషన్ కార్డు, అనంతవరం గ్రామంలో నిజమైన లబ్ధిదారులు కాకుండ భూమి ఉన్న వారి పేర్లు లిస్టులో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో నర్సిరెడ్డి, పీడీ దమయంతి, ఏవో నరేశ్, శివ, పద్మ, మధు పాల్గొన్నారు.

ఎర్రవెల్లి గ్రామసభలో..

చారకొండ, జనవరి 23 : ప్రభుత్వం అందజేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలో జాబితాలో తమ పేర్లు రాలేదని మండలంలోని ఎర్రవెల్లి గ్రామ సభకు వచ్చిన అధికారలను నిలదీశారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా అధికారులు తమకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నెల కొక్కసారి గ్రామానికి వచ్చి అధికారులు దర ఖాస్తులు తీసుకోవడమే తప్ప పథకాలు రావడంలేదని అధికారులతో వాగ్వివాదం చేశారు. ఉన్నాతాధికారులు స్పందించి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని ప్రజలు కోరారు.

నల్లవెల్లి గ్రామసభలో..

నాగర్‌కర్నూల్‌రూరల్, జనవరి 23 : నాగర్‌కర్నూల్ మండలంలోని నల్లవెల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో అధికారులు లబ్ధిదారుల పేర్లు చదువుతుండగా సభలో పాల్గొన్న గ్రామస్తులు రేషన్‌కార్డుల కోసం పెన్షర్స్, జీరో కరెంట్ బిల్లులు రావడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు, రైతు భరోసా లాంటి అన్ని పథకాలు వస్తాయని చెబుతుండగా బీఆర్ఎస్ నాయకులు కలుగజేసుకొని జీరో కరెంట్ బిల్లు, రైతు భరోసా గురించి మాట్లాడబోతుండగా ఇరువురి మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకున్నది. కార్యక్రమంలో మండల టీం ఎంపీవో భరత్‌కుమార్, ఏఈవో హీనహీర్డోస్, పీఆర్ఏఈ పవన్‌కుమార్, ఏపీవో రాజేశ్వరి, ఐకేపీ సీసీ రాములు, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, మాజీ సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్ : గ్రామసభలో మాట్లాడుతున్న పంచాయతీ అధికారి భరత్‌కుమార్

చారకొండ : ఎర్రవెల్లిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

వంగూరు : నిజాంబాద్‌లో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- కలెక్టర్ సంతోష్

పెద్దకొత్తపల్లి : మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

కొల్లాపూర్‌రూరల్/పెద్దకొత్తపల్లి, జనవరి 23 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల అందజేస్తామని కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 14వ వార్డు నర్సింగరావుపల్లి ప్రజాపాలనా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రజాపాలనాలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు పథకాల కోసం దర ఖాస్తు చేసు కోవాలని, అర్హులైనవారి దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. దర ఖాస్తు చేసుకోలేని వారు శుక్రవారం కొల్లాపుల్ మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్ల గ్రామంలో అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో సంక్షేమ పథకాలపై సమీక్షలో ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్డీవో బన్సిలాల్, తాసీల్దార్ విష్ణువర్ధన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ చిట్టెమ్మ పాల్గొన్నారు.

సర్వే నెంబర్లపై విచారణ

లింగాల, జనవరి 23 : మండలంలోని చెన్నంపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్లపై గురువారం అదనపు కలెక్టర్ అమరేందర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నంపల్లికి చెందిన రైతులు ఇందిరమ్మ, చంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి, గాల్‌రెడ్డి, మధు, వెంకటయ్య, బంగారమ్మ, ప్రవీణ్‌కుమార్, చెన్నయ్య, కృష్ణయ్య, బాలరాజు, భాను ప్రకాశ్ 310, 925, 931, 932, 934 సర్వే నెంబర్లు దాదాపు 38.12ఎకరాల భూమిని హైకోర్టులు ఫిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుల సమక్షంలో విచారణ చేసి విచారణ చేసిన ధ్రువీకరణ పత్రాలను ఉన్న తాధికారులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంఆర్ఐ సీతారాం పాల్గొన్నారు.

అవకతవకలపై ఫిర్యాదు

వెల్దండ, జనవరి 23 : మండలంలోని కొట్ర గ్రామంలో ప్రజాపాలన ఎంపికలో అవకత కొన్ని పరీక్షలు, వలు ఉన్నాయని గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకుడు మల్లేశ్ తాసీల్దార్ కార్తీక్ కుమార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. రేషన్ కార్డుల జాబితాలో పది మంది అనర్హులు ఉండగా, ఆత్మీయ భరోసా లో 20 మంది అనార్హులు ఉన్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ స్థాయి నాయకులు డబ్బులు తీసుకొని మంజూరు చేస్తామని మభ్య పెడుతున్నారని, విచారణ పేదలకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

వెల్దండ, జనవరి 23 : పాడి రైతులు పాల ఉత్పత్తిని పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండలంలోని బొల్లిగుట్టతండాలో టీఎస్ డీఏ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంసుందర్ హాజరై పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాల ఉత్పదనలో అభివృద్ధి సాధించిన పాడి రైతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అగ్నివేశ్, సిబ్బంది నరేశ్‌రెడ్డి, నర్సింహ, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్

చారకొండ, జనవరి 23 : సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని సిరుసనగుండ్ల గ్రామానికి చెందిన నారాయణ్ రాకేశ్‌రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1,02,000 చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, సందీప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సిద్దార్థరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్, సౌండ్ సిస్టం వితరణ

మైక్, సౌండ్ సిస్టంను అందజేస్తున్న పరశురాం

తిమ్మాజిపేట, జనవరి 23 : మండలంలోని కోడుపర్తి యూపీఎస్ పాఠశాలకు గ్రామానికి చెందిన పరశురాం మైక్, సౌండ్ సిస్టంను వితరణ చేశారు. గురువారం రూ.10వేలు విలువ చేసే మైక్, సౌండ్స్ సిస్టంను హెచ్ఎం సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా యువకుడి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సురేందర్‌రెడ్డి, ఆశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కల్వకుర్తి రూరల్, జనవరి 23 : భార్యభర్తల మధ్య జరిగిన గొడవ కారణంగా భర్తను భార్య దాడి చేసిన ఘటనలో భర్త లక్ష్మణ్(42) చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. కల్వకుర్తి సీఐ నాగార్జున కథనం మేరకు కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్‌లో కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మణ్, మస్తానమ్మలు స్థానికంగా నివసించేవారు. బుధవారం రాత్రి లక్ష్మణ్ మస్తానమ్మల మధ్య జరిగిన గొడవ కారణంగా క్షణికావేశంలో భార్య భర్తపై రోకలి బండతో తలపై బాధగా తీవ్రంగా గాయపడ్డాడు. అతడి పాల మూలుకు చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి కుటుంబ భర్యల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు.

బాలిక అదృశ్యం

అచ్చంపేటరూరల్, జనవరి 23 : మండలంలోని ఓ తండాకు చెందిన బాలిక (19)బుధవారం అదృశ్య మైనట్లు తండ్రి సబవత్ లచ్చిరాం గురువారం సిద్దాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఓ తండాకు చెందిన కాట్రావత్ విక్రంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

నేతాజీకి ఘన నివాళి

బిజినేపల్లి : నవోదయ పాఠశాలలో నేతాజీకి నివాళులర్పిస్తున్న సభ్యులు

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్/బిజినేపల్లి/నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 23 : కల్వకుర్తి పట్టణంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌జయంతిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గురువారం నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నేతాజీ సుభాష్‌చంద్ర బోస్‌జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిజినేపల్లి మండలంలోని వట్టెం నవోదయ పాఠశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ శివరాం, వివేకానంద సేవా బృందం సభ్యులు దుర్గాప్రసాద్, శివ, హర్షిత్, లక్ష్మీనరసింహ, అజయ్, గౌతం, ఉత్తేజ్, ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్, జానకీరాములు, భాస్కరాచారి, వేణుగోపాల్, ఈశ్వర్, రాములు, వెంకటేశ్, శాంతయ్య, పర్వతాలు, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటశెట్టి, మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

బిజినేపల్లి, జనవరి 23 : బిజినేపల్లిలోని బాలుర సాంఘిక గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని గురువారం అదనపు కలెక్టర్ దేవసహాయం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్ మెస్ కమిటీతో భోజనం ఆరా తీశారు. బియ్యం, వంట సరుకులను స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఆశయం ఏమిటనే విషయాలను తెలుసుకున్నారు. అలాగే 6వ తరగతి స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. పాఠశాలలో సమస్యలు ఉంటే నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేసేందుకు సిద్ధమయ్యారు.

దివ్యాంగులపై వివక్షత చూపరాదు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 23 : దివ్యాంగులపట్ల వివక్షత చూపరాదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్ బాబు అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రాం ఫర్ లీగల్ సర్వీస్ యూనిట్ నాల్సా లీగల్ సర్వీసెస్ టూ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ విత్ ఇంటలెక్చువల్ డిజబిలిటీస్ స్కీం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు మానసికంగా ఏ పని చేస్తున్నారో తెలవడం లేదని, మానసిక దివ్యాంగుల పట్ల సమాజం సహృద్భావంతో మెలగాలని, వివక్ష చూపరాదన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మధుసూదన్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, ఎస్ఆర్, సత్యనారాయణ, న్యాయవాదులు, లీగల్ వలంటీర్లు, సంస్థ సిబ్బంది ఉన్నారు.

ముదిరాజ్‌ల చైతన్యంతోనే బీసీఏ సాధ్యం

- ఉస్మానియా పీహెచ్‌డీ స్కాలర్ శివ ముదిరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న శివముదిరాజ్

అచ్చంపేట రూరల్, జనవరి 23 : ముదిరాజ్ జాతి చైతన్యంతోనే బీసీ–ఏను సాధిస్తామని ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ శివ ముదిరాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ముదిరాజ్‌ను బీసీ డీ గ్రూప్ నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలన్నారు. హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా చేస్తున్న బస్సు యాత్ర గురువారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రానికి చేరిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు దామాషా పద్ధతిలో కల్పించాలన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న ముదిరాజ్‌లు చైతన్యం కాక పోవడం తోనే రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకుంటున్నాయని పేర్కొన్నారు. కలిసి కట్టుగా ఉద్యమిస్తేనే జాతీ మనుగడ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వెంకటయ్య, నేతలు శ్రీశైలం, శ్రీనివాసులు, రేణయ్య, బాలరాజు, సైదులు, కృష్ణయ్య, ఆశోక్, శివ, బాలనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ కేంద్రంపై అవగాహన సదస్సు

నూతన అసిస్టెంట్ ఇంజినీర్లతో చీఫ్ ఇంజినీర్ రామసుబ్బరెడ్డి

దోమలపెంట, జనవరి 23 : అమ్రాబాద్ మండలం ఈగలపెంట, జల విద్యుత్ కేంద్రంలో టీజీ జెన్కో 2024 నోటిఫికేషన్ ద్వారా నూతనంగా నియమితులై శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి కేటాయించబడిన నూతన అసిస్టెంట్ ఇంజినీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అవగాహన సదస్సులో చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కేంద్రంపై అవగాహన పెంపొందించుకోవాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈలు అదినారాయణ, రవీంద్రకుమార్, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, ఏఈలు, ఏఈలు పాల్గొన్నారు.

డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ యువకులు

- పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్

వెల్దండ జనవరి 23 : డ్రగ్స్ తీసుకుంటున్న యువకులను పోలీసులు అదుపులో తీసుకున్న ఘటన బుధవారం అర్ధరాత్రి మండలంలోని రాచూర్‌లో చోటు చేసుకున్నది. వెల్దండ ఎస్సై కురు మూర్తి కథనం మేరకు కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బచ్చలకూర మహేశ్, అర ఖిద్, చిత్తారి మహేశ్ వెల్దండ మండలం రాచూర్‌లో అదే గ్రామానికి చెందిన మాడ్గుల సాధు వద్దకు వచ్చారు. రాత్రి 11 గంటల సమయంలో నలుగురు కలిసి గ్రామంలో ఓ చోట మత్తు పదార్థాలు సేవిస్తూ గ్రామస్తుల కంట పడడంతో ఏమి చేస్తున్నారని అడగ్గా వారితో గొడవ పడ్డారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు గ్రామానికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా వారితో కొంత డ్రగ్స్ లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. గురువారం ఉదయం యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో యువకులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తూ కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

Government of Telangana ::
Panchayat Raj Engineering Department
OFFICE OF THE DISTRICT PANCHAYATHRAJ ENGINEER,
PIU.DIVISION, N